ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267



## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 15 సంచిక : 284 ఆదివారం 31-05-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


# బీఎల్‌ఏ, ఎస్ఎస్ఏలతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి



సాయి..ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగు తున్నాయనే అనుమానాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందిరా భవన్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు , సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్లులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

ప్రతి మూడు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జరిగిన ఈ సమావేశాలకు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్లు, రాష్ట్ర స్థాయి ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత తీవ్రంగా పరిగణి స్తోందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సెక్యులర్ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపు ప్రక్రియ జరుగు తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.ఒక రాష్ట్రంలో 90 లక్షలకు పైగా ఓట్లను తొల గించి, కేవలం 30 లక్షల కొత్త ఓట్లను మాత్రమే జాబితాలో చేర్చిన పరిస్థితులు కనిపిస్తు న్నాయని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయానికి ఓటర్ల తొలగింపు ప్రక్రియ కూడా ఒక కారణమని ఆరోపించారు.

బీజేపీ తదుపరి లక్ష్యంగా పంజాబ్, తెలంగాణ రాష్ట్రా లను ఎంచుకుందని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తెలంగాణ కాంగ్రెస్ ప్రత్యేక నిఘా ఉంచు తుందని తెలిపారు.ప్రతి వారం మంత్రులు తమ తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పార్టీ నిర్మాణం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఓటర్ల జాబితా పరిశీలన వంటి అంశాలపై దృష్టి సారిస్తారని ఆయన వెల్లడించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయి నుంచి పార్టీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఓటర్ల జాబితాలో అక్రమాలకు తావులేకుండా చర్యలు చేపట్టడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ సమీక్ష సమావేశాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

## మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వ్యాఖ్యలు..

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ రామచందర్ రావు విమర్శించారు. కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల ప్రశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు తో పాటు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలకు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్లను సరిగా కొనుగోలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. స్వయంగా తానే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే “రైతు గోస బీజేపీ భరోసా” పేరుతో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అయినా కూడా ఇంకా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వద్ద పంట సేకరణ విషయంలో నిర్దిష్ట గణాంకాలు లేవని , మంత్రులే తల తోక లేని సమాధానాలు చెబుతున్నారని , వారి వద్ద ఉన్న లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. పంట కొనుగోలు చేయకుండా రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. అసలు

ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా? రాష్ట్రానివా? సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. “వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే చేస్తుందని , మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందన్నారు. చేతకాని ప్రభుత్వం తో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని , కొనుగోళ్లలో విఫలమైందని



విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో యుద్ధ ప్రాతిపదికన మిగిలి ఉన్న ధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ,. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోలను వదిలేసి ఎరువుల గురించి ముందే మాట్లాడుతూ భవిష్యవాణి చెప్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కొనుగోళ్లలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రేపు రాబోయే కాలానికి ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ఆలోచనతో అనవసర వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అన్ని ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

# బస్ పాస్‌లు, అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

(హైదరాబాద్)

తెలంగాణలోని రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రస్తుతం ఉన్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, బస్ పాస్‌ల చెల్లుబాటు గడువును మరోసారి పొడిగిస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి మే 31, 2026 నాటికి ముగియనున్న బస్ పాస్‌ల గడువును.. ఇప్పుడు జూన్ 16, 2026 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి, టీజీఎస్‌ఆర్‌టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు అధికారిక లేఖ రాశారు. అక్రిడిటేషన్ కార్డుల గడువు కూడా జూన్ 16 వరకు పొడిగించినందున, వాటి వ్యాలిడిటీతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ప్రస్తుతం ఉన్న బస్ పాస్‌ల గడువును జూన్ 16 వరకు పొడిగించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణానికి అనుమతించాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది జర్నలిస్టులకు పెద్ద ఊరట లభించినట్లయింది.

# రైస్ మిల్లర్ల దోపిడీకి వత్తాసు పలుకుతున్న అధికార యంత్రాంగం..

## తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ధ్వజం

(ప్రత్యక్ష సాక్షి, హైదరాబాద్)

రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోళ్ల తూకంలో తప్ప, తాలు పేరుతో తరుగును తీస్తూ రైతులను నిట్టనిలువునా దోపిడీకి గురి చేస్తూ రైతులను మోసం చేస్తున్న రైస్ మిలర్లపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలను తీసుకోకుండా వత్తాసు పలుకుతోందనీ తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు తీయడం దారుణమనీ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిలర్లతో కుమ్మక్కై అన్నదాతలను ఇష్టనుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ప్రగల్బాలు పలుకుతున్న అధికార యంత్రాంగం కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ చేతల్లో రైస్ మిలర్ల దోపిడిని ఏమాత్రం అడ్డుకోకుండా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకుండా నిమ్మకు నిరీత్తినట్లుగా వ్యవహారిస్తూ రైతుల కష్టాలను, నష్టాలను పట్టించుకోకుండా రైస్ మిలర్ల దోపిడీకి వత్తాసు పలకడం విచారకరమనీ శేర్ నర్సారెడ్డి ధ్వజమెత్తారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండడముతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, సకాలంలో గన్ని సంచులను, హమాలీలను, లారీలను సమకూర్చడములో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. అకాల వర్షాలతో తడిసిన వరి దాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను



ఆదుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిలర్లపై చర్యలు చేపట్టెందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరా సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కోరారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి..

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని,బిఆర్ఎస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17 డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో హన్మకొండలోని వారి నివాసంలో సమావేశమ య్యారు. పార్టీ సంస్థాగత బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు.

బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల హక్కులకు భంగం కలిగే ఏ చర్యనైనా బీఆర్ఎస్ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు.అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి ప్రతి ఇంటికి పార్టీని చేరువ చేయాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి డివిజన్లు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ పరిస్థితిపై సమీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. రేపు మొగిలిచెర్ల,గోపాల్ రెడ్డి నగర్,రెడ్డిపాలెం గ్రామాలలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.



# నీతి, నిజాయితీగా పని చేయాలి..

## తెలంగాణ డిజిపి సి.వి. ఆనంద్

సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ప్రతి పోలీస్ అధికారి నీతి నిజాయితీ పనిచేయాలని తెలంగాణ డిజిపి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిజిపి రాష్ట్ర పోలీస్ అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో సమావేశం నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులతో, ఉద్యోగ సమయం అధికారులు, సిబ్బంది పాటించాల్సిన తీరు పై డిజిపి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. సమావేశానికి వరంగల్ కమిషనరేట్ కు చెందిన డీసీపీ లు, అదనపు, ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ వారి, వారి కార్యాలయం నుండి పాల్గొన్నారు.





# తీవ్ర వడగాల్పులు..

## తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

(హైదరాబాద్)

తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో ఇవాళ తీవ్ర వడగాల్పులు వీచే అవకాశముందని హెచ్చరించింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు నిజామాబాద్, సిద్దిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఇవాళ ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.




# ట్రెండ్ సెట్టర్ ఘట్టమనేని కృష్ణ

## మే 31... ఆంధ్రా జేమ్స్ బాండ్ జయంతి



తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నటుడు కృష్ణ. నిజానికి తెలుగు చిత్రసీమలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. నట శేఖరునిగా, సూపర్ స్టార్ గా స్వయం కృషితో తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న గొప్పతనం ఆయనది. ఎన్టీఆర్ లాగా పౌరాణికాల, ఏ ఎన్ ఆర్ లాగా సాంఘికాల, కాంతారావు లాగా జానపదాల, శోభన్ బాబు లాగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో నటించకున్నా, చిరంజీవి లాగా నృత్యం చేయ లేక పోయినా, ఇవన్నీ పక్కన పెట్టి, మాస్ ఓరియంటెడ్, ఎంటర్టైనర్ కౌబాయ్ జేమ్స్ బాండ్ చిత్రాలలో నటించి, యువతను థియేటర్ బాట పట్టించి, ఎందరికో రోల్ మోడల్ గా నిలిచిన అసాధ్యుడు కృష్ణ. కృష్ణ సాధించింది మామూలు స్టార్ డమ్ కానే కాదు. ఒక సమయంలో ఊరూరా కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి అంటే అది సామాన్య విషయం కాదు. సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్స్ పై పట్టు ఉన్న కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమలో చేయని ప్రయోగం లేదు. తెలుగు వెండి తెరకు సరికొత్త ఒరవడులు దిద్దుతూ.. ఆయన పరిచయం చేయని కొత్త ప్రయోగం అంటే అతిశయోక్తి కాదు.

కృష్ణ (ఘట్టమనేని శివరామ కృష్ణ మూర్తి) తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత. 1942 మే 31 న గుంటూరు జిల్లా, తెనాలి మండలం తెనాలి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలోని బుర్రిపాలెం గ్రామస్తులైన ఘట్టమనేని వీర రాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతుల పెద్ద కొడుకుగా జన్మించాడు. 1964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్ళతో తాను తీస్తున్న తేనె మనసులు కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు తన ఫోటోలు పంపించి, పలు వడపోతల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ద్వారా కృష్ణన ఇద్దరు కథా నాయకుల్లో ఒకడిగా ఎంపిక కాబడినాడు.

అలా తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టిన కృష్ణ నట జీవితం ఉదయం, మధ్యాహ్నం మాత్రమే కాక మూడవ షిఫ్ట్ రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది. చివరికి నిద్ర పోతున్న సమయంలో కాస్ట్యూమ్స్ వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరిం చుకున్న సందర్భాలు ఉన్నాయి. 1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు, 1969లో రికార్డు స్థాయిలో 19 సినిమాలు, 1970లో 16 సినిమాలు, 1971లో 11 సినిమాలు, 1972లో 18 సినిమాలు, 1973లో 15 సినిమాలు, 1974లో 13 సినిమాలు, 1975లో 8 సినిమాలు విడుదల కావడం గమనార్హం. 1972లో ఒకే ఏడాది 17 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. ప్రపంచం లో మరే సినీ నటుడికీ ఇలాంటి రికార్డు లేదు. తెలుగులో "తొలి జేమ్స్ బాండ్ సినిమా" (గూఢచారి 116), తొలి "కౌబాయ్ సినిమా" (మోసగాళ్ళకు మోస గాడు), తొలి "ఫుల్ స్కోప్ సినిమా" (అల్లూరి సీతారామ రాజు), "తొలి 70 ఎంఎం సినిమా" (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే.

తెలుగులో సాంతకేతికం గానూ పలు తొలి తెలుగు సినిమాలు కృష్ణవే. కొల్లేటి కాపురంతో తెలుగులో ఆర్.ఓ. సాంకేతికత పరిచయం చేశాడు. మొదటి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంకేతిక తతో తీసిన సినిమా గూడుపు ఠాణి. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం భలే దొంగలు. తెలుగులో 70 ఎంఎం సాంకేతికత ఉపయోగించిన తొలి సినిమా సింహాసనం. సింహాసనం సినిమా స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి తెలుగు సినిమా. అల్లూరి సీతారామరాజు తెలుగులో ఫుల్‌స్కోప్ సినిమాల్లో మొదటిది. బాక్సాఫీస్ రికార్డుల పరంగా చూస్తే, మద్రాస్ నగరంలో వంద రోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా చీకటి వెలుగులు, హైదరాబాద్ నగరంలో ఏడాది పాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయాయి.

1982లో భవనం వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించు కోవడానికి జూబ్లీ హిల్స్ లో 10 ఎకరాల స్థలాన్ని ఇవ్వగా, 1983 నవంబరు 21న నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతుల మీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభింప చేసుకుని కృష్ణ స్టూడియో యజమాని అయ్యాడు. స్వంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్ ద్వారా 1971లో తీసిన మోస గాళ్ళకు మోసగాడు మాత్రం భారీ విజయాన్ని, సాహసిగా కృష్ణకు పేరును తెచ్చి పెట్టింది. మోస గాళ్ళకు మోసగాడు సినిమా ఆంగ్లం లోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది, మంచి విజయాన్ని సాధించింది. కృష్ణకు 1997లో ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం, 2003లో ఎన్టీఆర్ జాతీయ పుర స్కారం, 2008లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, 2009లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం వంటి గౌరవాలు లభించాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం కృష్ణను గౌరవిస్తూ ఓ పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసింది. 1976లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి కె.వి.రఘునాథ రెడ్డి చేతుల మీదుగా కృష్ణ "నటశేఖర" బిరుదును అందుకున్నాడు.

1972లో జైఆంధ్ర ఉద్యమం జరిగినప్పుడు కృష్ణ ఆ ఉద్యమానికి బహిరంగంగా మద్దతు నిచ్చాడు. 1984 అక్టోబరులో ఇందిరా గాంధీ దారుణహత్యకు గురైనప్పుడు కృష్ణ ఆమె అంత్యక్రియలకు ఢిల్లీ వెళ్ళి, రాజీవ్ గాంధీని కలవడం జరిగింది. అలా 1984లో కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 1989లో కృష్ణ కాంగ్రెస్ తరఫున ఏలూరు లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీచేసి విజయం సాధించాడు. 2009 ఎన్నికల్లో వై.ఎస్.రాజశేఖర రెడ్డి కోరక మేరకు కాంగ్రెస్ పార్టీకి కృష్ణ కుటుంబం నైతిక మద్దతు అందించింది. కరువు బాధితుల సహాయ నిధికి సినిమా తారల యాత్ర పేరుతో 1972 అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు విజయవాడ, తెనాలి, గుంటూరు, రాజమండ్రి, హైదరాబాద్ లలో తోటి నటీనటులు, సాంకేతిక నిపుణులను కూడగట్టి కార్యక్రమాలు నిర్వహించాడు. వచ్చిన డబ్బు సహాయ నిధికి అందిం చారు. ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు, పద్మాలయా స్టూడియో అధినేత, మాజీ ఎంపీ, సూపర్‌స్టార్ కృష్ణ (80) 2022 సంవత్సరం నవంబర్ 15న కార్డియాక్ అరెస్టుకు గురై, ఆసుపత్రికి తరలించబడి చికిత్స పొందుతూ తనువు చాలించి, ఆయన తుదిశ్వాస విడిచి, అశేష అభిమానులను శోక సంద్రంలో ముంచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494**

# ఉపాధి కూలీల మధ్య మంత్రి శ్రీధర్ బాబు బర్త్‌డే వేడుకలు

## కూలీలకు మజ్జిగ, స్వీట్ల పంపిణీ చేసిన ఉపసర్పంచ్ లాకావత్ సవేందర్

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

మండలంలోని కొయ్యూరు గ్రామంలో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షుడు లాకావత్ సవేందర్ ఆధ్వర్యంలో నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి, వారి సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సవేందర్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించాలని మంథని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లాకావత్ లక్ష్మి-తిరుపతి, ఏడ్ల మధుసూదన్, పంతకాని శేషివర్ధన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పేగు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న లయన్స్ క్లబ్ సితాలే రమేష్..



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

బీర్కూర్ గ్రామానికి చెందిన చాకలి పర్వయ్య అనే వ్యక్తికి కొన్ని రోజుల క్రితం ప్రేగు ఆపరేషాన్ అయ్యింది, మందులకు డబ్బులు లేని చాలా బీద పరిస్థితి లో ఉన్నారు.. ఈ విషయం తెలుసుకున్న గ్రామ యువకులు కర్రోలా నగేష్,నెల్లూరి సాయిలు లయన్స్ క్లబ్ సభ్యులకు తెలియజేయగానే, బీర్కూర్ లయన్స్ ఆధ్వర్యంలో నగదు రూపంలో 6100 రూపాయలు మరియు అర్ధ క్వింటాల్ బియ్యం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్ ,ట్రెజరర్ మేకల గాలయ్య , సీనియర్ లయన్ మేకల విఠల్ సర్ గారు, గ్రామ యువకులు భరత్,నగేష్,సాయిలు, గ్రామ ప్రజలు కనిగిరి బాలయ్య,నెల్లూరి బాలయ్య, సాయిలు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఉత్తమ కురుమ విద్యార్థులకు సన్మానం

**ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట**

వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో గల బీరప్ప కురుమ కుల సంక్షేమ సంఘం, నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన కురుమ జాతి విద్యార్థి, విద్యార్థినులకు సన్మాన కార్యక్రమం ఈరోజు లక్నేపల్లి సమీపంలోని బిట్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేసి వారి కృషిని అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సంఘ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట డివిజన్ అధ్యక్షులు బుడగొండ భిక్షపతి కురుమ అధ్యక్షత వహించగా అనంతరం భిక్షపతి మాట్లాడుతూ కురుమ కుల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈరోజు నర్సంపేట డివిజన్ స్థాయి లో విద్యార్థులకు సత్కరించడం జరిగినది మేము కుల అభివృద్ధి కొరకు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న కురుమ బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు..



ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోరే సుధాకర్ కురుమ, ప్రధాన కార్యదర్శి కంకల రాజు కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ కిరణ్ కుమార్ కురుమ, కోశాధికారి కంచు రాజు కురుమ, ఉపాధ్యక్షులు అమ్మ రాజేష్ కురుమ, పోతరాజు బాబు కురుమ, కోరే రాము కురుమ, ముఖ్య సలహాదారులు అమ్మరాజు కురుమ, కోరే రాజేష్ కురుమ, పోతరాజు లింగయ్య కురుమ, ఖానాపురం మండల అధ్యక్షులు పోతరాజు కుమారస్వామి కురుమ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కంచు ప్రభాకర్ కురుమ , బెల్లం బాలరాజు కురుమ, బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్ హాజరై విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, కుల బాంధవులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు వారు తెలిపారు

# జిల్లాలో ఫిష్ మార్కెట్, ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలి

## జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేసిన ముదిరాజ్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గరిగే సుమన్, ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజు ల జీవనోపాధి కొరకు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంతో పాటు మందమర్రిలో ఫిష్ మార్కెట్ తోపాటు ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గురువారం నాడు హైదరాబాద్ లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖలు, క్రీడలు, యువజన సేవలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో నివసిస్తున్న ముదిరాజ్ లు తమ జీవనోపాధి కొరకు కులవృత్తి అయిన చేపలు పట్టి, వాటిని అమ్మి, వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని జిల్లాలో చాలా కుటుంబాలు చేపల వృత్తి మీదనే జీవిస్తున్నారని జిల్లాలో సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో దీనిపైన జీవిస్తున్న ముదిరాజ్ కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థికంగా,నష్టపోతున్నారన్నారని ముదిరాజ్ ల ఆర్థిక స్వలంబన,అభివృద్ధి కొరకు మంచిర్యాల, మందమర్రి ప్రాంతాలలో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడంతో పాటు కావలసిన స్థలం,నిధులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఫిషర్ యూనిట్లను సైతం మంజూరు చేయాలని ఆయన అన్నారు.

# ఎం ఆర్ వో కార్యాలయం ముందు 6 రోజు నిరవధిక సమ్మె

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

తెలంగాణ ఐకెపి వివోఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ (స్వతంత్ర యూనియన్) రి. నే 302/2022, కోటగిరి మండల్ కమిటీ ఆధ్వర్యంలో కోటగిరి మండల వీ=ూ కార్యాలయం ముందు 6వ రోజు సమ్మెను కొనసాగించడం జరుగుతుంది. ప్రభుత్వం ఎన్నికలకు ముందు వివోఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ కనీస వేతనం 26 వేల రూపాయలను మేము అధికారంలోకి వస్తే ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇదే విషయంపై ప్రభుత్వంతో పలుమార్లు విన్నవించినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రోజు తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ (సీతక్క) గారు అసెంబ్లీ సాక్షిగా వివోఏలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. వీఓఏ ల కుటుంబాలకు 26 వేల రూపాయల వేతనాన్ని ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ఈరోజు తాను అధికారంలోకి వచ్చిన తర్వాత 18,000 మంది వివోఎలా బ్రతుకులు మారుతాయని కోటి ఆశలతో ఎదురుచూడడం జరిగింది. కానీ ఈరోజు గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రిగా ఉంటూ, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న కనీసం సమస్యలను కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తా ఉంది. కానీ ఆ కోటి మంది బతుకులను బాగు చేసే విఓఏలకు మాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకునే పాపాన పోలేదు. పనుల మీద పనులు




చెబుతూ పని భారాన్ని పెంచుతుంది తప్ప వేతనాలు పెంచడం లేదు. మొన్నటికి మొన్న సెర్ప్ సీఈఓ గారు గ్రామ సంఘాలు లాభాల్లో ఉంటే అందులో నుండి 25 వేల వరకు వేతనము తీసుకోవచ్చు అని సమ్మెను నీరుగార్చడం కొరకు జీవోను ఇవ్వడం జరిగింది. కానీ మేము ప్రభుత్వాన్ని ఒకటే కోరుతా ఉన్నాము గ్రామ సంఘాల నుండి వేతనం కాదు మాకు సెర్ప్ నుండి వేతనం కావాలని ఈరోజు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నం.. డిమాండ్ల పైన ప్రభుత్వం వెంటనే స్పందించి 18,000 మంది ఆదుకోవాలని కోరుతున్నాము ఈ సమస్యల పైన ప్రభుత్వ స్పందించని ఎడల యొక్క సమ్మెను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివోఏల మందరము కలిసి ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఖూూ ల సంఘం అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షులు, శోభ ,కార్యదర్శి రాజు, కోశాధికారి, రమేష్, సహాయ కార్యదర్శి శిరీష వివిధ గ్రామాల ఐకేపీ గ్రామ సంఘం సహాయకులు మండల వివో ఏలు పాల్గొనడం జరిగింది.

# పొగాకు రహిత సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలి

## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యుల పిలుపు



**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో ముందస్తు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి గారి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి పాల్గొని శిక్షణ పొందుతున్న యువతీ, యువకులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ధూమపానం చేసే వారితో పాటు వారి చుట్టుపక్కల ఉన్నవారు కూడా ప్యాసివ్ స్మోకింగ్ వల్ల ప్రమాదానికి గురవుతున్నారని పేర్కొన్నారు. కోట్పా (జుూూూ) చట్టం -- 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం, విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయం నేరమని వివరించారు. యువత తమ ఆరోగ్యం, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ డైరెక్టర్ డా. యం. రవికుమార్, రిసోర్స్ పర్సన్ లు ఏ. సంతోష్ కుమార్, గజ్జెల అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పొగాకు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని పాల్గొన్న యువత ప్రతిజ్ఞ చేశారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యేమాధవరం



**ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)**

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ని కలిసి కూకట్పల్లి నియోజకవర్గం కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకు.. అలాగే కూకట్పల్లి నియోజకవర్గంకు చెందిన విలేకరులకు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అమృత నగర్ తండావాసులకు 62 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించామని.. అలాగే మిగిలినవి స్థానికులకు కేటాయిస్తూ మరియు పత్రికా విలేకరులకు కేటాయించాలని కలెక్టర్ ని కోరామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు.. డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

# మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వీటిని కలిపి తాగండి..



రోజూ చాలా మంది ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి మళ్లీ రాత్రి నిద్రించే వరకు కూడా టీ లేదా కాఫీలను తెగ తాగేస్తుంటారు. అయితే టీ, కాఫీలను మోతాదులో తాగితే ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని మరీ అతిగా సేవిస్తే మాత్రం ఆరోగ్యానికి హాని జరుగుతుంది. టీ, కాఫీలను అతిగా సేవించడం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయి. అయితే ఇలా జరగకుండా టీ, కాఫీలను తాగాలంటే మీరు రోజూ తాగే వాటిలో పలు మసాలా దినుసులను కలుపుకోవాలి. ఇవి మన వంట ఇంట్లోనే ఉంటాయి. మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలలో ఈ మసాలా పదార్థాలను కలిపి తాగితే రుచికి రుచి లభించడంతోపాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఈ మసాలా పదార్థాలను టీ లేదా కాఫీలలో కలపడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యంగా కూడా సరిగ్గా ఉంటుంది.

అల్లం, దాల్చిన చెక్క..: మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలో అల్లం కలిపి తాగండి. అల్లాన్ని వేసి అవి తయారు చేసి తాగండి. అల్లంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. ముఖ్యంగా అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్కను కూడా టీ, కాఫీలలో కలిపి సేవించవచ్చు. దీన్ని మరిగించాల్సిన పనిలేదు. కాస్త పొడి వేసుకుని కలిపి తాగినా చాలు, ప్రయోజనం ఉంటుంది. దాల్చిన చెక్కలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కనుక ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకులను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తాగవచ్చు. పుదీనా ఆకుల్లో మెంథాల్ ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు దోహదం చేస్తుంది. వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తుంది. పుదీనాను తీసుకుంటే జీర్ణక్రియ సైతం మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనంలభిస్తుంది. ఆయుర్వేద పరంగా తులసికి ఎంతో ప్రాధాన్యత ఉంది. తులసి ఆకుల్లో మన రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయి. కనుక టీ లేదా కాఫీలో తులసి ఆకులను వేసి మరిగించి తాగవచ్చు. ఈ పానీయాలను సేవిస్తే రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే గులాబీ పువ్వుల రెక్కలతోనూ టీ, కాఫీ తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా చూస్తాయి.

యాలకులు..: యాలకులతోనూ టీ లేదా కాఫీ తయారు చేసి తాగవచ్చు. ఈ పానీయాలు ఇలా చేస్తే ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. అలాగే సోంపు గింజలను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తీసుకోవచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగు పరుస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పలు రకాల మసాలా పదార్థాలను మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వేసి మరిగించి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

# వేసవిలో రోజూ తేనెను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



అన్ని కాలాల్లాగే వేసవి కాలంలోనూ మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తినకూడదు. ఒక వేళ తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా అసిడిటీ, కడుపులో మంట వస్తుంటాయి. ఇవే కాకుండా పలు ఇతర అనారోగ్య సమస్యలు కూడా మనకు వేసవిలోవస్తుంటాయి. అందువల్ల ఈ సీజన్‌కు తగినట్లుగా మనం ఆహారాలను తింటూ ఉండాలి. మనం తినే ఆహారాలు మన ఆరోగ్యాన్ని పరిరక్షించేవి కూడా అయి ఉండాలి. దీంతో ఓవైపు అనారోగ్య సమస్యలను తప్పించుకుంటూనే మరోవైపు పోషకాలను కూడా పొందవచ్చు. ఇక వేసవిలో తీసుకోవాల్సిన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. వేసవిలో మన శరీరం సహజంగానే వేడికి గురవుతుంది. దీని బారి నుంచి తప్పించేందుకే కాక ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

చర్మ సంరక్షణ..: వేసవి కాలంలో రోజూ తేనెను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. తేనె మన శరీరాన్ని చల్లబరుస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే శరీరంలోని వేడి బయటకు పోయి శరీరం చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త పడవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఉదయం ఈ నీళ్లను సేవిస్తే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట రాదు. నీరసం కూడా ఉండదు. ఇక ఈ సీజన్‌లో మన శరీరం పొడిబారిపోతుంది. కొందరికి చర్మం ఈ సీజన్‌లోనే పగులుతుంది. అలాంటి వారు తేనెను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. తేనె చర్మానికి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎల్లప్పుడూ తేమగా ఉంటుంది. పొడిబారదు, పగలదు. తేనెతో ఫేస్ ప్యాక్‌లు కూడా వేసుకోవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి.

నిద్రలేమి..: రాత్రి పూట మీకు నిద్ర సరిగ్గా పట్టడం లేదా.. అయితే తేనెను తీసుకుంటూ ఉంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. తేనెలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. అందువల్ల తేనెను తీసుకుంటే ఇది మన శరీరంలో సెరొటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఇది నిద్రను ప్రోత్సహించే హార్మోన్. కనుక రాత్రి పూట తేనెను తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనల్ని బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గేలా చేస్తుంది.

అధిక బరువుకు..: తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వాపులు, నొప్పుల నుంచి రక్షిస్తాయి. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. దీంతో సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షణ లభిస్తుంది. తేనె వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా మారుతుంది. కోల్పోయిన ద్రవాను తిరిగి పొందుతుంది. వేసవిలో ఇది ఎంతో మేలు చేస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ తగలదు. అలాగే అధిక బరువును తగ్గించడంలోనూ తేనె అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీటిని ఒక గ్లాస్ తీసుకుని అందులో రాస్త తేనె వేసి కలిపి తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. గొంతు సమస్యలు ఉన్నవారు తరచూ తేనెను తీసుకుంటుంటే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేసవిలో తేనెను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచే ఔషధం ఇది..

అరటి పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటారు. ధర కూడా తక్కువగానే ఉంటుంది. అరటి పండ్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. అయితే కేవలం అరటి పండ్లే కాదు.. అరటి పువ్వు కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అరటి పువ్వును కొందరు కూరగా వండుకుని తింటుంటారు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది. అరటి పువ్వులో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అరటి పువ్వును ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్ సమృద్ధిగా ఉంటాయి.

కంటి చూపు సమస్యకు..: అరటి పువ్వులో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల సమస్యలను తగ్గిస్తుంది. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అరటి పువ్వులో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తుంది. ఈ పువ్వులో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. అరటి పువ్వులోని విటమిన్ ఇ పురుషులకు ఎంతో మేలు చేస్తుంది. తరచూ అరటి పువ్వును తింటే పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. శృంగారంలో చురుగ్గా పాల్గొంటారు. ఒత్తిడి, ఆందోళన, నీరసం, అలసట తగ్గుతాయి.

ఎముకల ఆరోగ్యానికి..: అరటి పండు కన్నా అరటి పువ్వులోనే పొటాషియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త ప్రసరణ సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పువ్వులోని మెగ్నిషియం కండరాల పనితీరుకు సహకరిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటే మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వులోని జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శిరోజాలు, గోర్లకు సంరక్షణను అందిస్తుంది.

జీర్ణ వ్యవస్థకు..: అరటి పువ్వులో క్వర్సెటిన్, కాటెకిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులురాకుండా అడ్డుకోవచ్చు. అరటి పువ్వులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అరటి పువ్వును తరచూ తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. ఈ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌లెవల్స్‌నతగ్గిస్తాయి. టైప్ 2 డయా బెటిస్ ఉన్నవారు తరచూ ఈ పువ్వును కూరగా వండుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉం టుంది. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారికి కూడా ఈ పువ్వు ఎంతో మేలు చేస్తుంది. దీంతో రక్త నాళాల్లో ఉండేఅడ్డంకులుతొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలాఅరటి పువ్వుతోఅనేకలాభాలను పొందవచ్చు.

# తక్షణ శక్తికి చెరకు రసం



కూల్‌డ్రింక్స్‌కి బదులు చెరకు రసం తాగితే ఎంతో మేలు. చెరకు రసం అలసట, నిస్సత్తువను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. చెరకులో పిండిపదార్థాలు, ఫైబర్, పొటాషియం, జింక్, ఫాస్పరస్, క్యాల్షియం, ఐరన్ లాంటి మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్-ఎ, బి, సి కూడా మెండుగా ఉంటాయి. దీంతో చెరకు రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో ప్రొటీన్ స్థాయిలు పెరుగుతాయి. %-% మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే క్రమం తప్పకుండా చెరకు రసం తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ఫెనోలిక్ కాంపౌడ్స్ వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి.

చెరకు రసం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.


ఎక్కువ వద్దు: అయితే కొంతమంది చెరకురసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఎక్కువగా తాగుతారు. ఒకేసారి రెండు గ్లాసుల కంటే ఎక్కువ చెరకు రసం తాగితే.. ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉంది. చెరకు రసం అధికంగా తీసుకోవడం వల్ల విరేచనాలు, మలబద్ధకం, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే 20 నిమిషాల కంటే ఎక్కువసేపు నిల్వ ఉంచింది తాగకూడదు. ఒకవేళ తాగితే శరీరానికి మంచిది కాదు. నిల్వ ఉన్న చెరుకురసం ఆక్సీకరణ చెంది, కడుపు నొప్పి, వాంతులు, కళ్లు తిరగడం వంటి సమస్యలకు కారణమవుతుంది. కాబట్టి తాజాగా చేసిన చెరకు రసం తాగడం మంచిది. చెరకు రసంలో పొలికోసనాల్ అధికంగా ఉంటాయి. పొలికోసనాల్ అధికంగా ఉండటం వల్ల నిద్రలేమి సమస్య వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్య ముదిరితే..

మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. చెరకు రసంలో కేలరీలు, చక్కెర పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తీసుకుంటే బరువు త్వరగా పెరుగుతారు. బరువును అదుపులో ఉంచుకోవాలంటే.. రోజుకు ఒక గ్లాసు చెరకు రసం మాత్రమే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చెరకులో ఉండే పోలికోసనాల్ రక్తాన్ని పలుచగా చేస్తాయి. దీని వల్ల రక్తం గడ్డకట్టదు.

# రోజూ కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

కొబ్బరినూనెను చాలా మంది జుట్టు సంరక్షణ కోసం ఉపయోగిస్తుం టారు. కొబ్బరినూనె శిరోజాలకు ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరినూ నెను రాయడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. శిరోజాలు సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటాయి. చుండ్రు తగ్గుతుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం నుంచి బయట పడవచ్చు. శిరోజాలకు చక్కని పోషణ లభించి ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. అయితే వాస్తవానికి కొబ్బరినూనె మనకు కేవలం శిరోజాల సంరక్షణకే కాదు, పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలకు కూడా పనిచేస్తుంది. కొన్ని ప్రాంతాల వాసులు కొబ్బరినూనెను సేవిస్తుంటారు. కొబ్బరినూనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు. అన్ని రకాల చర్మ సమస్యలకు..: బాగా పండిన కొబ్బరి నుంచి నూనెను తీస్తారు. కొబ్బరికాయలు వాస్తవంగా చెప్పాలంటే పండ్ల జాతికి చెందుతాయి. కొబ్బరి నూనె చర్మాన్ని సహజసిద్ధంగా తేమగా మారుస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీస్పూన్ కొబ్బరినూ నెను చేర్చుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన కొబ్బరినూనెలో పోషకాలు అధికంగా ఉంటాయి. రిఫైన్ చేయబడిన కొబ్బరినూనెను ఉపయోగించకూడదు. కొబ్బరినూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఈ నూనెలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. కొబ్బరినూనె యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబి యల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల కొబ్బరినూనెను వాడితే అన్ని రకాల చర్మ సమస్యలు తగ్గుతాయి.

పోషకాలు అధికం..: శిరోజాల సంరక్షణకు కొబ్బరినూనె ఎంతో ఉపయోగపడుతుంది. కొబ్బరినూనెను వాడితే జుట్టుకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు. దంతాలు, చిగుళ్ల సంరక్షణకు కూడా కొబ్బరినూనె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ (11 గ్రాములు) కొబ్బరినూనె ద్వారా సుమారుగా 99 క్యాలరీల శక్తి లభిస్తుంది. 11 గ్రాములు కొవ్వు, 9.5 గ్రాముల శాచురేటెడ్ కొవ్వులు, 0.7 గ్రాముల మోనో అన్‌శాచు రేటెడ్ కొవ్వులు, 0.2 గ్రాముల పాలీ అన్‌శాచురేటెడ్



కొవ్వులు లభిస్తాయి. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలకు కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరినూనెను సేవిస్తుండాలి. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో మరుసటి రోజు సుఖ విరేచనం అవుతుంది. జీర్ణాశయంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. పెద్ద పేగు శుభ్రంగా మారుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. అలాగే కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి ఉండవు. కొబ్బరినూనెలో ఉండే అన్ శాచురేటెడ్ కొవ్వులు కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పనిచేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఈ నూనె ఎంతగానో పనిచేస్తుంది. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా కొబ్బరినూనెను తీసుకుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

